క్లుప్తంగా

రక్షణగోడ నిర్మాణానికి భూమిపూజ

చిట్వేలి : స్థానిక గుంజన నది వద్ద రక్షణగోడ నిర్మాణానికి ఆదివారం రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు భూమిపూజ చేశారు. గతంలో మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా నది పరిసరాలు కోతకు గురైన గృహస్తుల అవస్థలు పడుతున్న విషయాన్ని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మలిశెట్టి వెంకటరమణ, ఉమామహేశ్వర్‌రెడ్డిలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా స్పందించిన ఎమ్మెల్యే సీఎం దృష్టికి తీసుకెళ్లి రూ. 2.60 కోట్లు నిధులు మంజూరు చేయించారు. దీంతో నది పరిసరాల గృహస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

నేడు నందలూరులో వైఎస్సార్ ఆసరా సంబరాలు

నందలూరు(రాజంపేట) : సోమవారం నందలూరు మండల సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వైఎస్సార్ ఆసరా సంబరాలు నిర్వహించనున్నట్లు ఏపీఎం వసుంధర ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి రాజంపేట శాసనసభ్యుడు మేడా మల్లికార్జునరెడ్డి, జెడ్పీచైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి, ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డిలు పాల్గొంటారన్నారు.

గంగమ్మ సన్నిధిలో కడప డీఈఓ

లక్కిరెడ్డిపల్లె : మండల పరిధిలోని అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మను ఆదివారం కడప జిల్లా విద్యాధికారి వై.రాఘవరెడ్డి దర్శించుకున్నారు. డీఈఓ రాఘవరెడ్డికి ఆలయ ఈఓ రవీంద్రరాజు, ఆలయ ప్రధాన అర్చకులు ఆదిమూలం వంశీయులు శాలువా, గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌టీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శంకర్ రెడ్డి, పీఆర్‌టీయూ నాయకులు రవీంద్ర, హెచ్.శ్రీనివాసులు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు, అర్చకులు ఆదిమూలం చంద్ర, రెడ్డిశేఖర్ పాల్గొన్నారు.

ప్రారంభమైన మహాభారత యజ్ఞం

సంబేపల్లె : పంచమవేదమైన మహాభారతం అన్ని కాలలో ప్రజలకు మార్గదర్శకంగా ఉంటుందని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణు వర్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గుట్టపల్లె వీరాంజనేయస్వామి ఆలయ సమీపంలో మహాభారత యజ్ఞాన్ని స్థానిక సర్పంచ్, వైఎస్‌ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చిదంబరంరెడ్డితో కలిసి ప్రారంభించారు. మండల ఉపాధ్యక్షుడు రవీంద్రనాయుడు, మాజీ సర్పంచ్ పాల వెంకట్రమణ పాల్గొన్నారు.

మంగంపేటలో ఇఫ్తార్ విందు

ఓబులవారిపల్లె : మంగంపేటలోని పునరావాసకాలనీలోని మసీదులో ఆదివారం గుంతకల్ రైల్వేబోర్డు సభ్యులు తల్లెం భరత్‌కుమార్ రెడ్డి ముస్లింలకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. పవిత్ర రంజాన్ మాసంలోని ఉపవాస దీక్షలు అనంతరం మసీదులో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. అంతకుముందు ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. వైఎస్సార్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి ముక్కా సాయివికాస్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు తల్లెం చంద్రమోహన్‌రెడ్డి, గజ్జల శ్రీనివాసులు, మైనార్టీ నాయకులు ముజీమ్, సలీమ్, కుళ్లాయప్ప, కరీముల్లా, అబ్దుల్లా, ముస్లింలు పాల్గొన్నారు.

కందుకూరి వీరేశలింగం గొప్ప సంఘ సంస్కర్త

రాజంపేట టౌన్ : కందుకూరి వీరేశలింగం పంతులు గొప్ప సంఘ సంస్కర్త అని తెలుగు భాషా సంరక్షణ సమితి జిల్లా సహాయ కార్యదర్శి గంగనపల్లె వెంకటరమణ తెలిపారు. స్థానిక సరస్వతీ విద్యామందిరం పాఠశాలలో ఆదివారం వీరేశలింగం పంతులు 175 జయంతిని సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భాషా సంరక్షణ సమితి ప్రతినిధులు బొట్టు రామచంద్రనాయుడు, బీవీ.నారాయణ రాజు, యూపీ.రాయుడు పాల్గొన్నారు.

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

నందలూరు(రాజంపేట) : అనాథ మృతదేహానికి చెయ్యేరులో నాగిరెడ్డిపల్లె అర్బన్ సర్పంచ్ జంబు సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం అంత్యక్రియలు నిర్వహించారు. చెయ్యేరు ఒడ్డున ఉన్న రైల్వే పంప్‌హౌస్ యాచకుడు మృతి చెందాడు. మృతి చెందిన వ్యక్తికి ఎవరు లేకపోవడంతో సర్పంచ్ ముందుకొచ్చారు. హిందు సాంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు కార్యక్రమాన్ని ముగించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు ఆకేపాటి రమేష్‌రెడ్డి, నందాయాదవ్, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

34 మందికి కంటి ఆపరేషన్లు

రాయచోటి టౌన్ : రాయచోటి లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో 34 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేశారు. ప్రతి ఆదివారం రాయచోటి లయన్ కంటి ఆస్పత్రిలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అర్హులైన వారికి ఆపరేషన్లు నిర్వహిస్తారు. ఈ క్రమంలో అన్నమయ్య జిల్లా పరిధికి చెందిన పలు మండలాలు, ఇతర ప్రాంతాల నుంచి 80 మంది కంటి సమస్యలతో ఆస్పత్రికి రాగా వారికి కంటి పరీక్షలు నిర్వహించిన వైద్యులు అర్హులైన 34 మందికి కంటి ఆపరేషన్లు నిర్వహించారు. అలాగే గత వారం ఆపరేషన్ చేసుకున్న 40 మందికి కళ్లజోళ్లు అందజేశారు. వైవీ స్వరూప గుప్తా, చెన్నూరు అన్వర్ బాషా, రాయవరం శ్రీనివాసుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలన దేశానికే ఆదర్శం

- గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి



రాయచోటి: సంక్షేమ బావుటా అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి : జగన్ పాలన దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని వైఎస్‌ఆర్‌సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాయచోటిలో 13వ సచివాలయం, 18వ వార్డు పరిధిలో రెండవ రోజు సాగిన గడప గడపకు మన ప్రభుత్వంలో శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. వార్డు పరిధిలోని చౌడేశ్వరీకాలనీ, రాజు స్కూల్ లైన్, ఎస్‌డీహెచ్‌ఆర్ కళాశాల ఏరియా, ఎన్జీఓ కాలనీ ఆనుకొని ఉన్న వీధులు, లాయర్ నాగిరెడ్డివీధి, ఆరిండ్ల వీధి, సచివాలయం పక్క వీధి, బోరింగ్ రామయ్య వీధి, భారతి విద్యాభవన్ స్కూల్ ప్రాంతాలలో గడప గడపనా ప్రజలతో ఎమ్మెల్యే మమేకమయ్యారు. పర్యటనలో ప్రజా సమస్యలపై ఆరా తీస్తూ.. ప్రభుత్వ పథకాలను వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నేతన్నలకు నాడు వైఎస్‌ఆర్, నేడు సీఎం జగన్‌లు అండగా నిలబడ్డారన్నారు. బాబు పాలనలో కుదేలైన చేనేతలకు అండగా నాడు వైఎస్ ప్రభుత్వంలోకి రాగానే బేషరతుగా చేనేత రుణమాఫీతో 3 లక్షల మంది చేనేతలకు లబ్ధి చేకూర్చారన్నారు.

కార్యక్రమం సాగింది ఇలా..

తొలుత చౌడేశ్వరీ ఆలయంలో శ్రీకాంత్‌రెడ్డి ప్రత్యేక పూజలు గావించారు. ఆలయ అభివృద్ధిపై చర్చించారు. జ్యోతులు తిరిగే ప్రాంతాలలో సీసీ రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తామని శ్రీకాంత్‌రెడ్డి చెప్పారు. రాజు స్కూల్‌సమీపంలోని ఓ వీధిలో మంచానికే పరిమితమైన అంజనమ్మకు పెన్షన్ మంజూరుకు చర్యలు తీసుకోవాలని సచివాలయ అధికారులను ఆదేశించారు. హరినాథరెడ్డి కాలేజీ వెనుక భాగంలోని కొత్త వీధులలో తాగునీటి పైపులైన్లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, మునిసిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, కౌన్సిలర్ నాగాంజలి, భాస్కర్, జయన్ననాయక్, శంకర్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా సభ్యుడు దిన్నెపాడు రవి రాజు, అర్స్ శంకర్, పార్టీ అధికార ప్రతినిధి విజయ భాస్కర్, మాజీ సర్పంచ్ వెంకటేసు, బార్ సిద్దారెడ్డి, మనోజ్‌రెడ్డి, భూషణ్, రవి, ఆదినారాయణ, వండాడి ప్రసాద్, రవితేజ, నరేష్, నాగేశ్వర తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యులకు ప్రభుత్వ గుర్తింపునకు కృషి

రాయచోటి టౌన్ : గ్రామీణ ప్రాంతాలలో పని చేసే వైద్యులకు గుర్తింపు లభించే విధంగా కృషి చేస్తానని రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి చెప్పారు. ఆదివారం రాయచోటి రింగ్ రోడ్డులోని దశరథరామిరెడ్డి కల్యాణ మండపంలో నిర్వహించిన జిల్లా ఆర్‌ఎంపీల జిల్లా సంక్షేమ సంఘం నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్‌ఎంపీ, డాక్టర్లకు గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ ధరణి సేవలు అభినందనీయం, ఆదర్శనీయమన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఆర్‌ఎంపీ, పీఎంపీలు విలువైన సేవలు అందిస్తున్నారని చెప్పారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ హయాంలో గ్రామీణ వైద్యుల సంక్షేమానికి 425 జీవోను ఇచ్చారని గుర్తు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ నారాయణరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ దశరథరామిరెడ్డి, ఆసంఘం జిల్లా అధ్యక్షుడు కెవిఎస్ నాయుడు, గౌరవాధ్యక్షుడు మహాల్ రవీంద్ర, ప్రధాన కార్యదర్శి డీవీఎస్ రాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ వీరశంకర్, ట్రెజరర్ దొరబాబు, ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ నరేంద్ర రావు, వైస్ ప్రెసిడెంట్ ధనుంజయరెడ్డి, జాయింట్ సెక్రటరీ ఏ శ్రీధర్ రెడ్డి, కార్యనిర్వాహక సభ్యులు పీసీ రెడ్డెయ్య, రామమోహన్, పీవీ రమణ, ఎస్.గణేష్ కుమార్, రంజిత్ కుమార్, కమాల్ బాషా, శ్రీనివాసులు, రామరాజు, లక్ష్మీకర్ నాయుడు, ఖాదర్ బాషా, మధుకర్‌రెడ్డి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

డైట్ హాస్టల్‌గ్రౌండ్‌లో...

రాయచోటి డైట్ హాస్టల్ గ్రౌండ్‌లో ప్రజలకు వాకింగ్ కోసం, అలాగే పార్క్ ఏర్పాటు పనులు అధునాతన పద్ధతిలో ఏర్పాటు చేస్తున్నారు. గత వారం రోజులుగా పార్కులు, వాకింగ్ ట్రాక్ పనులు చేస్తున్నారు. ఈ పనులను రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పరిశీలించారు. తెల్లవారి 5-30 గంటల సమయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమీషనర్ గంగాప్రసాద్‌లతో కలసి ఆయన అక్కడికి వెళ్లి జరుగుతున్న పరిశీలించారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన ఉండాలి



లక్కిరెడ్డిపల్లె: ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

లక్కిరెడ్డిపల్లె : అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా 3వ రోజు ఆదివారం లక్కిరెడ్డిపల్లె శ్రీరామ్ నగర్‌లో అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్నిమాపక వారోత్సవాలు ఏప్రిల్ 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు పట్టణ, గ్రామీమ ప్రాంతాలలో ఉన్న ప్రజలకు అవగాహన కల్పించేందుకు పి.అనీల్ కుమార్, జిల్లా విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల అధికారి ఆదేశాల ప్రకారం అవగాహన కల్గిస్తూ ప్రజల ఆస్తి, ప్రాణ నష్టాన్ని కాపాడుటకు తమవంతుగా అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. వేసవి కాలంలో అగ్నిప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నందున రైతులు వ్యవసాయ గడ్డివాములు, వివిధ రకాల వ్యవసాయ పరికరాలు సురక్షిత ప్రాంతంలో నిల్వ ఉంచుకోవాలని, అలాగే వ్యాపార, వాణిజ్య యాజమాన్య సంస్థలు నిబంధనలు ప్రకారం అగ్నిప్రమాదం జరిగినప్పుడు అదుపు చేయడానికి అవసరమైన పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు, ఫైర్ సిబ్బంది ఆర్.రామచంద్ర, ఆనంద్, సునీల్ నాయక్, సాయిబాబా, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ముందుజాగ్రత్తే ప్రధానం

రాయచోటి టౌన్ : అగ్ని ప్రమాదాలు నివారించడం కంటే ముందు జాగ్రత్తే ప్రధానమని రాయచోటి ఫైర్ స్టేషన్ అధికారి వెంకట్రామిరెడ్డి అన్నారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా మూడవ రోజైన ఆదివారం ఆయన పట్టణంలోని అన్ని ప్రధాన షాపుల వద్దకు వెళ్లి అగ్నిప్రమాదాలను నివారించడం ఎలా అనే విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్నిప్రమాదాలు సంభవించకుండా ముందుగా ఎలాంటి జాగ్రత్తలు పాటించాలనే విషయాలపై షాపు యజమానులకు వివరించారు. దీనికి సంబంధించి కరపత్రాలను వారికి అందజేశారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం



ప్రత్యేక అలంకరణలో అభయాంజనేయుడు



హోమం నిర్వహిస్తున్న ముక్కా కుటుంబ సభ్యులు

ఓబులవారిపల్లె : మండలంలోని ముక్కావారిపల్లె జాతీయ రహదారి పక్కనే ఉన్న శ్రీఅభయంజనేయ స్వామి విగ్రహం మొదటి వార్షికోత్సవం కార్యక్రమం వైఎస్సార్ పార్టీ రాష్ట్ర నాయకుడు ముక్కా రూపానందరెడ్డి కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. 27 అడుగుల అభయాంజనేయుడిని పుష్పాలతో అలంకరించారు. ఉదయం నుంచి పూజారులు మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం హోమం కార్యక్రమన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన భక్తులు కాయాకర్పూరంతో పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన శ్రీకృష్ణ భజనానంద ఆశ్రమం లీలవతమ్మ బృందం నిర్వహించిన కోలాటం, బాలిరెడ్డిపల్లె లీలావతమ్మ బృందం అన్నమయ్య కీర్తనలు భక్తులను అకట్టుకొన్నాయి. మధ్యాహ్నం అన్నదానం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా ముక్కా రూపానందరెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదలు, ఇతర అపాయాల నుంచి ప్రజలను రక్షించి, గ్రామప్రజలు సుఖసంతోషాలతో ఉండాలనే లక్ష్యంతో ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ ద్వార అభయాంజనేయస్వామి విగ్రహాన్ని ప్రతిష్టించామన్నారు. ఈ క్షేత్రం అభివృద్ధికి మరింత కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ముక్కా సాయివికాస్‌రెడ్డి, పుల్లంపేట ఎంపీపీ ముద్దా బాబుల్‌రెడ్డి, సీనియర్ నాయకులు ముక్కా మధుసూదన్‌రెడ్డి, ఓజీ శ్రీనివాసులురెడ్డి, తల్లెం రమణరెడ్డి, సిగమాల రఘునాథరెడ్డి, వడ్డి చెంగల్ రెడ్డి, ఎమ్మెస్సార్, కుమార్‌రెడ్డి, కొమ్మిరెడ్డి సుబ్బారెడ్డి, ఎన్.రమేష్‌నాయుడు, బత్తిన వేణుగోపాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ తమ్మెద తిరుపాల్, జెడ్పీటీసీ సభ్యులు పి.లక్ష్మినరసయ్య, రైల్వే బోర్డు సభ్యులు తల్లెం భరత్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్‌లు శ్రీధర్, జరుగు నారాయణరెడ్డి, పెంచలయ్య, ఎస్టీయూ రాష్ట్ర నాయకుడు గడ్డం ఆదినారాయణరెడ్డి, మాజీ సర్పంచ్‌లు సుబ్రమణ్యంరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ఎంపీటీసీలు అమృతాల విజయ్‌కుమర్, సమరసేత ఫౌండేషన్ మండల ప్రముఖ లీలావతమ్మ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మా.. దీవించమ్మా

- నందలూరు, రాజంపేటలో ఘనంగా గంగమ్మ జాతర
- పలు అమ్మవారి ఆలయాల్లో భక్తుల రద్దీ



రాజంపేట రూరల్: గంగమ్మకు పొంగళ్లు పెట్టిన మహిళలు



చిట్వేలి: ప్రత్యేక అలంకరణలో మారెమ్మ

సంబేపల్లె : మండల కేంద్రంలోని శ్రీ దేవరరాయి నల్ల గంగమ్మ ఆలయంలో ఆదివారం అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయాన్ని వేపాకులతో ఆలయ ప్రాంగణమంతా శుద్ధి చేశారు. అమ్మవారి మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు, అర్చకులు, అభిషేకాలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

సత్యమ్మతల్లికి ప్రత్యేక పూజలు

పుల్లంపేట : కడప- చెన్నై జాతీయ రహదారి అనంతంపల్లి వద్ద వెలసివున్న సత్యమ్మతల్లికి, అలాగే శివాలయంలో పూజారి శివశర్మ ఆధ్వర్యంలో రుద్రాభిషేకం, అష్టోత్తర పూజలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం కావడంతో వేకువజాము నుంచే భక్తులు స్వామి, అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

మల్లూరమ్మ ఆలయంలో..

చిన్నమండెం : మండల పరిధిలోని మల్లూరు గ్రామం మాండవ్యానది వద్ద కొలువైన మల్లూరమ్మ తల్లికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం కావడంతో అమ్మవారిని ప్రత్యేక పుష్పాలతో అలంకరించారు. మొక్కుబడులు తీరిన వారు అమ్మవారికి బోనాలు సమర్పించారు. బంధుమిత్రులతో కలిసి విందును ఆరగించారు. వచ్చిన భక్తాదులకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలను అందించారు.

ఘనంగా నడివీధి గంగమ్మ జాతర

నందలూరు(రాజంపేట) : మండల కేంద్రంలో ఆదివారం నడివీధి గంగమ్మ జాతరను నిర్వహించారు. మహిళలు అమ్మవారికి చల్లముద్దలు సమర్పించారు. కోర్కెలు తీరిన వారు మొక్కుబడులు చెల్లించుకున్నారు. పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామపరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు.

మారెమ్మకు పొంగళ్లు

చిట్వేలి : మండల కేంద్రంలోని బ్రాహ్మణ వీధిలోని మారెమ్మకు మహిళలు పొంగళ్లు పెట్టి నైవేద్యం సమర్పించారు. గత ఆదివారం మండల పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆదివారం పొంగళ్లపెట్టి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

ఘనంగా గంగమ్మ జాతర

రాజంపేట రూరల్ : మండలంలోని హస్తవరం గ్రామంలో ఆదివారం గంగమ్మ జాతరను ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఆలయ తొలి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన జాతరలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. మహిళలు గంగమ్మకు పొంగళ్లు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే అనేక మంది భక్తులు అమ్మవారికి ఇష్టమైన నైవేద్యాలు సమర్పించారు. ప్రత్యేక అలంకరణలో ఉన్న గంగమ్మను దర్శించుకునేందుకు గ్రామస్తులే కాక వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు.

మట్టిని అక్రమంగా తరలిస్తే చర్యలు

ఓబులవారిపల్లె : మండలంలోని జిల్లేలమడక చెరువులో శనివారం రాత్రి అక్రమంగా మట్టిని తరలిస్తున్న జేసీబీ, రెండు ట్రాక్టర్‌లను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి ఆదివారం విలేకరులకు తెలిపారు. జిల్లేలమడక చెరువులో అక్రమంగా మట్టి తరలిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. సెలవు దినాల్లో కాని, రాత్రి సమయంలో కాని అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తే తమకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. సమాచారం ఇచ్చినవారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. పట్టుబడ్డ వాహనాలను తహసీల్దార్‌కు అప్పగించినట్లు తెలిపారు.

రసవత్తరంగా బండలాగుడు పోటీలు



ఒంటిమిట్ట: పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మేడా

ఒంటిమిట్ట : మండల పరిధిలోని కుడమలూరులో ఆదివారం అంకాలమ్మ తిరునాలను ఆలయ కమిటీ పెద్దలు ఘనంగా నిర్వహించారు. తిరునాలకు ముఖ్య అతిథిగా రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, బండలాగుడు పోటీలను ప్రారంభించారు. బండలాగుడు పోటీలు రసవత్తరంగా సాగాయి. ఈ పోటీలకు మొత్తం 6 ఎద్ల కాడులు పాల్గొనగా, మొదటి బహుమతిని నంద్యాల టౌన్ క్రాంతినగర్‌కు చెందిన ఒంగూరు అనూష రాణి, తెలంగాణ రాష్ట్రం జోగులాంబ గద్వాల జిల్లా జగిత్యాల మండలానికి చెందిన చక్రవర్తి గౌడ్ ఎద్ల కాడ్లు, రెండవ బహుమతి కడప జిల్లా ప్రొద్దుటూరు మండలం ఖాదర్‌బాదర్ గ్రామానికి చెందిన ఎస్.నాగసుబ్బారెడ్డి ఎద్ల కాడ్లు, మూడవ బహుమతి కడప జిల్లా కమలాపురం మండలం జంగంపల్లెకి చెందిన పుత్తానాగసుబ్బారెడ్డి ఎద్ల కాడ్లు, నాల్గవ బహుమతి కడప జిల్లా వేముల మండలం రంగోరిపల్లికి చెందిన మూడే రామసుబ్బారెడ్డి ఎద్ల కాడ్లు, 5వ బహుమతి కడప జిల్లా గోపవరం మండల కేంద్రానికి చెందిన గోపవరం నెమలయ్య ఎద్ల కాడ్లు, ఆఖరి స్థానంలో నిలిచిన వల్లూరు మండలం పెద్దకొత్త గ్రామానికి చెందిన పి. వెంకట సుబ్బారెడ్డి ఎద్ల కాడ్లకు ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో బహుమతులు పంపిణీ చేశారు. అనంతరం మరో కార్యక్రమంలో బందారుపల్లి కాల గంగమ్మ తల్లి ద్వితీయ వార్షికోత్సవంలో భాగంగా రెండవ రోజు ఆదివారం రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పర్యాటక అభివృద్ధి కోసం సోమశిల వెనుక జలాల పరిశీలన

మండల పరిధిలోని కుడమలూరులో ఉన్న సోమశిల వెనుక జలాలను ఆదివారం రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పర్యాటక అభివృద్ధి కోసం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడా సోమశిల వెనుక జలాల్లో పడవలో ప్రయాణించారు.

గంగమ్మ జాతరలో ఎమ్మెల్యే

సిద్దవటం : మండలంలోని జ్యోతి, ఖాజీపల్లె గ్రామాల్లో ఆదివారం జరిగిన గంగమ్మ జాతరలో ఎమ్మెల్యే మేడా, వైఎస్‌ఆర్‌సీపీ సిద్దవటం మండల ఇన్‌చార్జి మేడా మధుసూదన్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి గ్రామంలో జరిగిన జాతరకు స్థానిక సర్పంచ్ భర్త పిన్నపురెడ్డి రవిశేఖర్‌రెడ్డి, ఖాజీపల్లె గ్రామంలో జరిగిన జాతర విందుకు ఖాజీపల్లెకు చెందిన బాలక్రిష్టారెడ్డిలు వారిని ఆహ్వానించారు.

ఆర్థికసాయం

మండలంలోని ఎస్. రాజంపేట గ్రామంలో పాక్షికంగా ఇళ్లు కాలిపోయిన బాధితుడు భవనాశి చిన్నయ్య కుటుంబానికి ఎమ్మెల్యే మేడా ఆదివారం రూ.15వేలు ఆర్థికసాయం చేశారని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సయ్యద్ జవహర్‌బాషా తెలిపారు.

ఎన్నడూలేని సంక్షేమం.. ఎల్లలు దాటిన అభిమానం



చిట్వేలి: బ్రాహ్మణ వీధిలో ఓ ఇంటికి స్టిక్కర్‌ను అతికిస్తున్న ప్రభుత్వ విప్ కొరముట్ల

చిట్వేలి : రాష్ట్రంలో ఎన్నడూలేని విధంగా అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్ని వర్గాల పేదలకు మంచి చేయడంతో అందరూ జగనన్నకు అండగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం చిట్వేలి టౌన్ బ్రాహ్మణవీధిలో ఉపసర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డి, మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులురెడ్డిలతో ఎమ్మెల్యే కలిసి ఇంటింటికి వెళ్తూ ప్రజలతో మాట్లాడుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పాటూరు శ్రీనివాసులురెడ్డి, ఎల్‌వీ మోహన్ రెడ్డి, మలిశెట్టి వెంకటరమణ, చంద్ర, లింగం లక్ష్మీకర్, ప్రదీప్ రెడ్డి, శివయ్య, గుండయ్య, సుధాకర్ రాజు, సుబ్బరాయుడు, హజరత్ రెడ్డి, రాముడు పాల్గొన్నారు.

తంబిళ్లవారిపల్లెలో..

రైల్వేకోడూరు : మండలంలోని అనంతరాజుపేట పంచాయతీలోని తంబిళ్లవారిపల్లెలో జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ఆదివారం ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు ఆదేశాల మేరకు పార్టీనేతలు నిర్వహించారు. వలంటీర్లు, గృహసారథులు, నాయకులతో కలిసి మా నమ్మకం నువ్వే జగన్ నినాదంతో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజాభిప్రాయాలు సేకరిస్తూ, స్టిక్కర్లు అంటించి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను వివరించారు. ఎంపీటీసీ బండారు మల్లికార్జున, పంజం సందీప్‌రెడ్డి, పంజం విజయరంగారెడ్డి, ఆకేపాటి రంగారెడ్డి, పుత్తన రామచంద్రారెడ్డి, రక్కాసి రాజారెడ్డి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

సిద్దవటంలో..

సిద్దవటం : రాష్ట్రంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి మంచి చేస్తున్న జగనన్న ప్రభుత్వానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని సచివాలయ కన్వీనర్ కుప్పం వెంకటసుబ్బారెడ్డి, వైఎస్‌ఆర్‌సీపీ నాయకుడు మాచనూరు సుబ్బారెడ్డిలు అన్నారు. మండలంలోని వెలుగుపల్లెలో ఆదివారం జగనన్నే మా భవిష్యత్ అనే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం మంజూరు చేసిన పథకాల గురించి వివరించారు. సంక్షేమ పథకాలపై ప్రజలను ప్రశ్నలు అడిగి వారి నుంచి సమాధానాలను రాబట్టి పుస్తకంలో నమోదు చేశారు.

జీవీపురంలో..

ఓబులవారిపల్లె : గాదెల వెంకటాపురం దళితవాడ గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కొమ్మూరు భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రామకృష్ణయ్యలు స్థానిక నాయకులతో కలిసి నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ద్వారా వారికి అందుతున్న పథకాలు గురించి వివరించి, పలు ప్రశ్నాలు అడిగి వివరాలు నమోదు చేశారు. అనంతరం వారి సమ్మతితో స్టిక్కర్లను ఇంటి గోడలకు అతికించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నరసింహులు, వైఎస్సార్‌సీపీ నాయకులు కొమ్మూరు నారాయణరెడ్డి, కొమ్మూరు శంకర్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


రాయచోటిలో..

రాయచోటి టౌన్ : మా నమ్మకం నీవే జగనన్న కార్యక్రమం రాయచోటి దిగువ అబ్బవరం గ్రామ సర్పంచ్ పైనేని ప్రభావతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగా రాయచోటి రూరల్ పరిధిలోని దిగువఅబ్బవరం గ్రామంలోని నక్కవాండ్లపల్లె, కుమ్మరపల్లెలోని లబ్దిదారుల ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించి ఆరా తీశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు మాజీ వైస్ సర్పంచ్ తిరుపాల్ నాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


గాలివీడులో..

గాలివీడు : ప్రతి ఇంటా ప్రజా మద్దతు కోసం ప్రజాప్రతినిధులు సచివాలయ కన్వీనర్‌లు అడిగిన ప్రశ్నలకు సానుకూల సమాధానాలు లభించాయి. ఆదివారం పేరంపల్లె గ్రామంలో జరిగిన జగనన్న నువ్వే మా భవిష్యత్తు కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆవుల నాగభూషణ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఇంటింటా సీఎం జగన్ పాలనలో సుభిక్షంగా ఉన్నామని ప్రజలు చెప్పారు. ఇంటింటా వెళ్లిన సచివాలయ కన్వీనర్‌లు, పార్టీ నాయకులు, గృహసారథులను ప్రజలు సీఎం జగనన్న సైన్యాన్ని ఆశీర్వదించి పంపారు. 82960 82960 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇచ్చారు. మిస్డ్ కాల్ ఇచ్చిన నిమిషంలోపే కృతజ్ఞతలు తెలియజేస్తూ జీఎం జగన్ సందేశంతో కూడిన ఐవీఆర్ఎస్ కాల్ రావడంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

పరమ పవిత్రం ఇఫ్తార్ విందు



రాజంపేటలో ఇఫ్తార్ ప్రత్యేక ప్రార్థనల్లో జెడ్పీ చైర్మన్ ఆకేపాటి, ముస్లింలు




రాయచోటి: ఇఫ్తార్ ప్రార్థనల్లో కలెక్టర్ గిరీషా, జిల్లా ఎస్పీ గంగాధర్‌రావు, ఎమ్మెల్యే గడికోట

రాజంపేట రూరల్ : పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసం ఉండే ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇవ్వడం పరమపవిత్రమైన కార్యమని జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి తెలిపారు. మండలంలోని పెద్దూరు మసీదులో ఆదివారం ముస్లిం సోదరులకు ఆకేపాటి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన ముస్లింలకు స్వయంగా భోజనం వడ్డించారు. ఇఫ్తార్ సందర్భంగా ముస్లింలతో పాటు ఆకేపాటి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

ఎమ్మెల్యే గడికోట ఆధ్వర్యంలో..

రాయచోటి : జిల్లాకేంద్రంలో రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, ముస్లింలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంతకుముందు ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం వారు భోజనాన్ని వడ్డించారు.

కుట్రలో భాగమే వైఎస్ భాస్కర్‌రెడ్డి అరెస్ట్



ఆకేపాటి ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ చేస్తున్న దృశ్యం

రాజంపేట టౌన్ : జగన్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబునాయుడు, ఎల్లో మీడియా పన్నిన కుట్రలో భాగనే వైఎస్.భాస్కర్‌రెడ్డి అరెస్ట్ జరిగిందని జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వైఎస్.భాస్కర్‌రెడ్డి అరెస్ట్ - సీబీఐ తీరుకు నిరసనగా ఆదివారం ఆకేపాటి ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్అండ్‌బీ బంగ్లా నుంచి పాత బస్టాండు వరకు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు నల్లబ్యాడ్జిలు ధరించి శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ మారుతీ లాడ్జి సర్కిల్, అమ్మవారిశాల, శివాలయం సర్కిల్ మీదుగా పాత బస్టాండుకు చేరుకుతుంది. పాతబస్టాండు సర్కిల్‌లో ఆకేపాటి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు సీబీఐ దిష్టిబొమ్మను పెట్రోల్ పోసి దహనం చేశారు. మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, జేఎస్‌సీ పట్టణ ఇన్‌ఛార్జ్ వడ్డే రమణ, భూమన శివశంకర్‌రెడ్డి, దండు గోపి, కౌన్సిలర్లు పెంచలయ్య నాయుడు, న్యామతుల్లా, సనిశెట్టి నవీన్‌కుమార్, పసుపులేటి సుధాకర్, వైఎస్సార్‌సీపీ వివిధ విభాగాల కన్వీనర్లు జే.కృష్ణారావు యాదవ్, గండికోట సుబ్బారెడ్డి, దాసరి పెంచలయ్య, మిర్యాల సురేఖ, పాపినేని విశ్వనాథరెడ్డి, రేవరాజు శ్రీనివాసరాజు, బొల్లినేని రామ్మోహన్‌నాయుడు, శంకర్ శెట్టి, గోవింద బాలకృష్ణ, జాహీద్‌అలీ తదితరులు పాల్గొన్నారు.